# ECHO OF HIS CALL

## ప్రతిధ్వనించు పిలుపు

TELUGU

ECHO OF HIS CALL 1969-2019 GOLDEN JUBILEE (ECHO GROUP)

India's National Spiritual Newspaper

₹ 10/-

Published monthly in ENGLISH, TAMIL, MALAYALAM, TELUGU, HINDI, KANNADA, MARATHI, BENGALI, GUJARATI, ODIYA, ASSAMESE, PUNJABI, NEPALI, URDU, SINHALA & AFRIKAN

Editor : S. SAM SELVA RAJ | 16 Languages | Associate Editor: Bro. N. Mohan Babu

Vol. XXVII | YEAR OF OUR LORD JESUS CHRIST, OCTOBER 2022 | NO. 11

**పరిశుద్ధ గ్రంథము**
**దయతో ఈ వాక్యభాగమును**
**కంఠస్థము చేయండి**
**దేవుని స్తుతించుడి!**
**- కీర్తనలు 73 : 1-10**

1. ఇశ్రాయేలుయెడల శుద్ధ హృదయులయెడల
నిశ్చయముగా దేవుడు దయాళుడై యున్నాడు
2. నా పాదములు జారుటకు కొంచెమే తప్పెను
నా అడుగులు జార సిద్ధమాయెను.
3. భక్తిహీనుల క్షేమము నా కంటబడినప్పుడు
గర్వించువారినిబట్టి నేను మత్సరపడితిని.
4. మరణమందు వారికి యాతనలు లేవు
వారు పుష్టిగా నున్నారు.
5. ఇతరులకు కలుగు ఇబ్బందులు వారికి కలుగవు
ఇతరులకు పుట్టునట్లు వారికి తెగులు పుట్టదు.
6. కావున గర్వము కంఠహారమువలె వారిని
చుట్టుకొనుచున్నది
వస్త్రమువలె వారు బలాత్కారము ధరించుకొందురు.
7. క్రొవ్వుచేత వారి కన్నులు మెరకలై యున్నవి
వారి హృదయాలోచనలు బయటికి కానవచ్చుచున్నవి
8. ఎగతాళి చేయుచు బలాత్కారముచేత జరుగు
కీడును గూర్చి వారు మాటలాడుదురు గర్వముగా
మాటలాడుదురు
9. ఆకాశము తట్టు వారు ముఖము ఎత్తుదురు
వారి నాలుక భూసంచారము చేయును.
10. వారి జనము వారి పక్షము చేరును
వారు జలపానము సమృద్ధిగా చేయుదురు.

# ప్రకాశవంతమైన గురికలిగిన వ్యక్తివలె మార్పు చెందుము!

## CHANGE AS GOAL ORIENTED PERSON!

### ప్రకాశవంతమైన గురికలిగిన వ్యక్తియొక్క కోరిక అతని ప్రాణముకన్న గొప్పది!

**ప్రధాన సంఘమునకు పాస్టర్ యస్. శ్యామ్ సెల్వరాజ్‌గారిచేత ఇవ్వబడిన వర్తమానము**

ప్రత్యేకమైన ఆశయాలతో ఈలోకములో అనేకమంది ప్రజలు నివసించుచున్నారు. క్రైస్తవులముగా మనము కూడ ఈ లోకములో ఆశయాలతో జీవించటము మాత్రమే కాదు గాని మన ఆత్మసంబంధమైన జీవితములో ప్రత్యేకమైన ఆశయమును కలిగియుండాలి. చాలా ప్రత్యేకమైన జీవితము జీవించుటకు ఒక వ్యక్తి బలమైన ఆత్మసంబంధమైన పునాదిని కలిగియుండాలి. వ్యక్తి ఆత్మసంబంధమైన ఆశయమును కలిగియుండకపోయినట్లయితే, అతడు లేక ఆమె విజయవంతమైన జీవితమును జీవించలేడు.

ఒక వ్యక్తి తన జీవితములో ఏదో ఒక ప్రత్యేకమైనదానిని కలిగియుండుటకు కోరుకున్నట్లయితే, అతడు స్వతంత్ర ఆలోచనను కలిగియుండాలి. మంచి ఆశయాలు కలిగియున్నవాళ్లు మరియు వారి జీవితములో లక్ష్యములను నిర్ణయించుకున్నవారు కాలములకు అనుగుణముగా మార్పు చెందరు. అటువంటి ప్రజలు అప్పటికే కలిగియున్న వారి ఆత్మసంబంధమైన దృష్టియందు వారు బలముగా ఉందురు. మనము విశ్వసించు వాటి విషయములో మనకు స్పష్టత లేకపోయి నట్లయితే, మనము విజయవంతమైన జీవితమును జీవించలేము!

వారి నమ్మకాలలో నిరంతరము మార్పు చెందువారు చుట్టు మెలికలు తిరుగు పాములతో సమానము. నమ్మకములలో స్థిరముగా ఉన్నవారు మాత్రమే గొప్ప నాయకులు అవుతారు ఇతరులకు ఆశీర్వాదకరముగా జీవించుదురు. ద్విమనుష్యుడు తన సమస్త మార్గములయందు అస్థిరుడు (యాకోబు 1 : 7).

### 1. ప్రభువును ఆరాధించుటలో మరియు సేవించుటలో ఆశయములు కలిగిన ప్రజలు!

యెహోషువా 24 : 15నందు మనము ఈ విధముగా చదువుదుము, యెహోవాను సేవించుట మీ దృష్టికి కీడని తోచినయెడల మీరు ఎవని సేవించెదరో నేడు మీరు కోరుకొనుడి.... నేనును నాయింటివారును యెహోవాను సేవించెదము అనెను. ఇక్కడ ప్రశ్న యేమిటనగా- మీరు ఎవరిని సేవించెదరు? మనమందరము ప్రభువైన యేసు క్రీస్తును సేవించుచున్నాము అనునది నిజము అయితే మనము ప్రభువైన యేసుక్రీస్తును మాత్రమే సేవించుచున్నామా?

...... తరువాయి భాగము 3వ పేజిలో

ECHO OF HIS CALL - (1969-2019 GOLDEN JUBILEE YEAR)

## *from your dearly beloved brother...*





*Pr. Sam Selva Raj with daughter Angeline and son Alex*

## నిన్ను విడువను... నిన్ను ఎడబాయను (యెహోషువా 1:5).

ప్రభువునందు ప్రియమైన సహోదర మరియు సహోదరీమణులారా,

మన ప్రభువు మరియు రక్షకుడైన యేసుక్రీస్తు మధురమైన నామములో మీకు శుభములు.

ప్రపంచమునకు తన మాటను వ్యాపింపజేయుటకు మాపై తన ఆశ్చర్యకరమైన ఆశీర్వాదములను కుమ్మరించినందుకు మేము దేవుని స్తుతించుదుము. మా పట్ల మీ ప్రేమ, శ్రద్ధ మరియు సహకారమును బట్టి మేము మీకు కృతజ్ఞతలను తెలియజేయుచున్నాము.




*Nehemiah Bible College*

మన ప్రభువైన యేసుక్రీస్తుచేత దాదాపు అన్ని కార్యక్రమములను మేము తిరిగి ప్రారంభము చేశాము. మా సెయింట్ పాల్స్ మెట్రిక్యులేషన్ పాఠశాల ఉత్తమ విద్యావేత్తలచేత మాతో కలసి పనిచేసే విధముగా ఆశీర్వదించబడినది, ఈ విధముగా మేము యౌవనులను చక్కని పౌరులుగా తీర్చిదిద్దుతున్నాము. అదే విధముగా, మా నెహెమ్యా బైబిల్ కళాశాల ప్రఖ్యాత వేదాంతులతో చక్కగా ముందుకు కొనసాగుచున్నది. వీరు యౌవన స్త్రీ, పురుషులకు అనుదిన మరియు రెసిడెన్షియల్ అదేవిధముగా కరస్పాండెన్స్ కార్యక్రమముల ద్వార శిక్షణను అందిస్తు రాబోయే తరాలకు మహిమగల సువార్తను తీసుకొని పోయే విధముగా తీర్చిదిద్దుచున్నారు.




*St. Paul's Matriculation School*

ఉపసంపాదకులుగా, ఉప-అసోసియేట్ సంపాదకులు మరియు 16 భాషలలోని ప్రతిధ్వనించు పిలుపు సహకారులుగా మాతో కలసి పనిచేయుచున్న 40 బైబిల్ పండితులను బట్టి మేము దేవునికి స్తుతులు చెల్లించుచున్నాము. మన ప్రభువైన యేసుక్రీస్తు మా పరిపాలన కార్యాలయమును మరియు సువార్త ముద్రణాయంత్రమును కష్టపడి పనిచేసే దేవుని సేవకులతో అభివృద్ధి పరచాడు. ప్రభువు పనిని వేగవంతము చేయుటకు మేము ఎక్కువమంది దేవుని సేవకుల అవసరతను కలిగియున్నాము.



మా ప్రధాన సంఘము ఉదయము 5:30 నుండి రాత్రి 8 గంటల వరకు నాలుగు భాషలలో అనగా తమిళము, ఇంగ్లీషు. తెలుగు మరియు హిందీ అను భాషలలో ఆదివారము 6 కార్యక్రమములను కలిగియున్నది. మా మళయాళము సంఘ పరిచర్య యొక్క బాధ్యతను తీసుకొనుటకు మేము సమర్పణ కలిగిన పనివారి కొరకు ఎదురుచూచుచున్నాము. మా శాఖ సంఘములు కూడ వాటియొక్క పలురకముల కార్యక్రమములను వాటి వాటి స్థలములలో మరియు భాషలలో మా శాఖ కాపరులు మరియు వారి సహకారుల ద్వారా చక్కగా కొనసాగు చున్నాయి.



*Sunday Church Services*

### మా మిషన్ విధానము

ఆది అపొస్తలుల మరియు పూర్వీకుల బోధనలను ఎటువంటి మార్పు లేకుండ ప్రస్తుత తరమునకు మేము పూర్తి వివరణలతో బోధింపబద్ధులమైయున్నాము. ఇది అవసరమైన గడియయై ఉన్నది.

**CHIEF EDITOR**
Angeline Selvakumari Henry, M.A., M.Ed.

**MANAGING EDITOR**
Pastor Alex Samson Sam, B.Th., M.Div.

**ADMINISTRATION**
Bro. N. Prakasam, M.A., General Manager

**EDITORIAL BOARD**
Sis. Jesy Veena Sam
Sis. Serena Bevin, M.A., M.Phil., B.Ed.
Rev. Dr. K.R. Rajasekaran
Dr. A. Richard Samuel, M.A., Ph.D.

**EDITOR, PUBLISHER & PRINTER**
Pastor S. SAM SELVA RAJ
Echo of His Call Printers
10, Mohammed Abdullah 2nd Street,
Chepauk, Chennai- 600 005, India.
Phone : (+ 91- 44) 2852 8282, 2852 9293, 2854 7766
Cell : (+91) 98410 71852, 95661 31858

**CORE LEADERS**
Bro. K. Puratchivendan
Bro. A. Edward Durai
Bro. A. Alvin
Bro. K. Abraham
Sis. Dhanalakshmi Chinnaiah

**E.mail ID**
sam@echoofhiscall.org
biblecor@yahoo.co.in

**WEBSITES**
www.echoofhiscall.org
www.stpaulsmatriculation.com

**YOUTUBE CHANNEL**
Echo of His Call

**Our Ministries:** ECHO OF HIS CALL Monthly Magazines (16 languages) • BIBLECOR - Postal Courses (3 languages) • Online Courses • Theological Correspondence Courses (2 languages) • Church Planting • Nehemiah Bible Colleges • Gospel Printing Press • Great Commission Partners • St. Paul's Matriculation School • Crusades • Community Development

ప్రధాన సంఘములోని మా పనివారు మా చిన్న బస్సుచేత ప్రతి ఆదివారము మధ్యాహ్నము స్థానిక సంఘములను దర్శించి పిల్లల పరిచర్యను నిర్వహించుదురు, మరియు మంచి పౌరులను లేవనెత్తుదురు. ఆగష్టు 31, 2022న దిన మంతయు అనగా ఉదయము మరియు సాయంకాలము మా సంఘములోని యౌవనస్థులకు మరియు బైబిల్‌కళాశాల విద్యార్థులకు మూడు ప్రత్యేక సమావేశములను కలిగి యౌవనస్థుల కూడికలను ఏర్పాటు చేసియుంటిమి. రెవరెండ్. డాక్టర్. సన్నీ ప్రసాద్ బెంగళూరు నుండి వచ్చి ప్రాముఖ్యమైన వ్యక్తిగా సేవను చేశాడు. రెవరెండ్ నాయన్ రంజన్ బీరో గుజరాత్ నుండి వచ్చి మాతో ఉండి మా బైబిల్ కళాశాల విద్యార్థులకు ఆగష్టు 15 నుండి 20 వరకు ప్రత్యేక తరగతులను నిర్వహించాడు.



*Rev. Sam Selva Raj &*
*Rev. Nayan Ranjan Beero*

భారతదేశము మరియు దాని చుట్టు ప్రక్కల దేశాలకు సువార్త వెళ్లుటకు ప్రయాసపడుపడుచున్న ఈ స్త్రీ, పురుషుల కొరకు మీరు ప్రార్థన చేయాలని కోరుకొనుచున్నాము. మా పలురకములైన పరిచర్యల ద్వారా కల్వరి ప్రేమ యొద్దకు అనేక ఆత్మలు ఆకర్షించబడుచున్నాయి అందుకు మేము ఎంతో భాగ్యవంతులము మేము మీ ప్రార్థనను అక్కఱగా కలిగియున్నాము.

మీ కొరకు మేము నిరంతరము ప్రార్థనలను నిశ్చయముగా చేయుచున్నాము. దేవుడు మిమ్ములను దీవించునుగాక.

క్రీస్తుయేసునందు మీ సేవకులు,

**పాస్టర్. యస్. శ్యామ్ సెల్వ రాజ్ మరియు అలెక్స్ శ్యాంసన్ శ్యామ్**

(+91) 98412 71858 / 98410 71858, E.mail : samselvaraj333@gmail.com

1వ పేజి తరువాయి భాగము

యెహోషువా జీవితమును మనము చదువునప్పుడు, ఇతడు ఒక గొప్ప సవాలును ఎదుర్కొన్నాడని మనము ఎరుగుదుము. దేవుడు యెహోషువాతో, నేను ఇశ్రాయేలు ప్రజలను ఐగుప్తులోనుండి తీసుకొనివచ్చితిని అని చెప్పాడు. నేను వారిని ప్రారంభము నుండే ఆశీర్వదించి నా పేరును వారికి పెట్టాను. సహాయముకొరకై వారు నాకు ప్రార్థనచేసినప్పుడు నేను వారితో ఉండి వారిని కాపాడాను. నేను వారిని సమస్త చీకటులలోనుండి విడిపించి ఎఱ్ఱ సముద్రము దాటుటకు ఎండిన నేలమీద నడిచినట్లు వారు నడిచి దానిని దాటుటకు సహాయము చేశాను. ఐగుప్తు సైన్యము వారిని వెంబడించినప్పుడు, తప్పించుకొనుటకు నేను వారికి మార్గమును ఏర్పరచితిని. ఇశ్రాయేలీయులకు ప్రభువైన దేవుడు చేసిన వాటినన్నిటిని వివరించిన తరువాత, యెహోషువా ఇప్పుడు వారిని అడుగుచున్నదేమనగా మీరు ఎవరిని సేవించుదురు?

ప్రభువును సేవించుటకు మనము ఖచ్చితముగా ఆశను కలిగియుండాలి. ప్రభువును సేవించుటకు మనము బలమైన దర్శనము మరియు ప్రత్యక్షతను కలిగియుండాలి. రక్షింపబడి బాప్తిస్మము తీసుకొన్నవారు పరిస్థితులకు తగినట్లుగా మార్పు చెందడమును చూచుట చాలా బాధకరమైన విషయము. ప్రభువును సేవించుటకు వారు వారి దర్శనములో బలముగా లేకపోవుటచేత, వారు పరిస్థితులు మార్పు చెందినప్పుడు వారు దానిని కోల్పోవుదురు! దేవోక్తిలేనియెడల జనులు కట్టులేక తిరుగుదురు (సామెతలు 29:18).

నేనును నా యింటివారును యెహోవాను సేవించుదుమని యెహోషువా సెలవిచ్చాడు. ప్రజలు సెలవిచ్చినదేమనగా, యెహోవాను విసర్జించి యితర దేవతలను సేవించిన యెడల మేము శాపగ్రస్తుల మగుదుము గాక. మేము ఎవరినైతే ఎక్కువగా ప్రేమిస్తామో ఆయనను మేము ఆరాధిస్తాము. తన పిల్లలు తనను తనను మాత్రమే సేవించాలని ప్రభువైన దేవుడు ఆశించుచున్నాడు. ఈ విషయములో ఆయన రోషము గలవాడు. మారుతున్న కాలములకు అనుగుణముగా వారి నమ్మకములను మార్చుకొనే ప్రజలతో ఆయన సంతోషముగా లేడు. ఆత్మసంబంధమైన దర్శనము ఎవరైతే కలిగియుండి దాని ప్రకారము నడుచుకుంటారో వారిని ఆయన ఆశీర్వదిస్తాడు. ప్రభువైన దేవుని ఆరాధించి అనుసరించుటకు సరిగా ఉండనటు వంటి అననుకూల పరిస్థితులలో అనేక ప్రజలు వారిని వారు కనుగొందురు. అనేకులు యేసు క్రీస్తును అనుసరించుటకు కోరుకొనినప్పటికీ, ఆ విధముగా చేయుటకు వారి సమాజము వారిని అనుమతించదు. అయితే నేను మీకు జ్ఞాపకముచేయుటకు కోరుకొనుచున్నదేమనగా, దేవుడు ఎప్పటికిని తన పిల్లలను మరచిపోడు. ఆయన కుటుంబమంతటిని రక్షించుటకు నిశ్చయత కలిగియున్నాడు. ప్రభువైన యేసునందు విశ్వాసముంచుము అప్పుడు నీవును నీ యింటివారును రక్షింపబడుదురు (అపొస్తలుల.... 16:31). కుటుంబములో ఒక వ్యక్తి రక్షణ పొందుకుంటే ఆ యింటివారందరు రక్షణ పొందుదురని ప్రభువు మాట వాగ్దానము చేస్తుంది.

నిజముగా క్రీస్తును అనుసరించు ఏ వ్యక్తి దారితప్పిపోలేదు. నేడు కూడ ప్రపంచములోని గొప్ప నాయకులు ప్రభువైన యేసుక్రీస్తును అనుసరించువారేనని మనము కనుగొందుము. దేవుడే ప్రపంచమంతటిని పరిపాలన చేయుచున్నాడు. ఆయన బలమైన నామమును గూర్చిన జ్ఞానమును పొందుటకు అన్ని దేశములలోని ప్రజలు వచ్చుచున్నారు. యెహోషువ వలె మనమందరము ప్రభువును సేవించవలసి యున్నది మరియు మన కుటుంబములోని ప్రతి సభ్యుడు ప్రభువును నిరంతరము సేవించుటకు బలమైన కోరిక కలిగియుండును గాక!

మీరు రహస్య క్రైస్తవులైతే, బహిరంగముగా యేసుక్రీస్తును ఒప్పుకొనకపోయినట్లయితే, మీ జీవిత విధానమును మార్చుకొనే సమయము వచ్చియున్నది. మనుష్యుల యెదుట ఎవడు నన్ను ఎరుగననునో వానిని పరలోకమందున్న నా తండ్రియెదుట నేనును ఎరుగనందును ( మత్తయి 10 : 32).

ఎల్లప్పుడు మీరు భయముతో కూడిన జీవితమును జీవించుటకు బైబిల్ అనుమతించదు. మన ప్రార్థనలు పరలోకమునకు చేరాలంటే, ప్రభువైన యేసు మన జీవితములలో ఏమి చేశాడో మనము బహిరంగముగా ఒప్పుకొన వలసినవారమై యున్నాము. కాబట్టి యేసు కొరకు ధైర్యముగా జీవించుము. యెహోషువా చారిత్రాత్మక వ్యక్తి ఇతని జీవితములోనే ప్రభువు గొప్ప సూచకక్రియలు మరియు అసాధారణమైన కార్యములను చేశాడు!

దేవునియెదుట సంతోషకరమైన జీవితమును జీవించుటకు అతని సమాజము విఫలమైనప్పుడు, అతడు తన ఆత్మసంబంధమైన నమ్మకములలో బలముగా ఉండి ప్రభువైన తన దేవునియెదుట మరియు తన ప్రజల యెదుట విజయవంతమైన జీవితమును జీవించాడు. అదే విధముగా మీరు అననుకూల పరిస్థితుల మధ్యలో నివసించుచున్నప్పటికి, ప్రభువైన యేసుక్రీస్తును ఆరాధించుటలో ఆశయము కలిగిన వ్యక్తులుగా ఉన్నట్లయితే మీరు విజయవంతముగా బయటకు రాగలరు.

## ౨. ఆశయాలు కలిగిన ప్రజలు దేవునికి మరియు ఆయన సంఘమునకు ప్రాధాన్యతను ఇచ్చుదురు!

బైబిల్ సెలవిచ్చునదేమనగా, కాబట్టి మీరు ఆయన రాజ్యమును నీతిని మొదట వెదకుడి, అప్పుడవన్నియు మీకనుగ్రహింపబడును (మత్తయి 6:33). దేవుని రాజ్యమును మొదట మనము వెదకాలని యేసుక్రీస్తు మనలను కోరుకొనుచున్నాడు. అయితే లోకప్రజలు డబ్బును వెదకుటకు కోరుకొనుచున్నారు మరియు డబ్బు ద్వారానే సమస్త సంతోషమును సంపాదించుకొనవచ్చునని అనుకొనుచున్నారు! దేవుని రాజ్యములో ప్రవేశించుటకు మీరు మార్గములను వెదకినప్పుడు, ఈ లోకములో నీకు కావలసిన ప్రతి ఆశీర్వాదము నిన్ను వెంబడించును. లోక ఆశీర్వాదముల కొరకు మనము చింతించినట్లయితే యేసు దానిని ఈ విధముగా తెలియజేశాడు- అల్ప విశ్వాసులారా (మత్తయి 6 : 30). సాధారణముగా, మనము చింతించవలసిన వాటిని గురించి మనము చింతించము. బదులుగా మనము ప్రాముఖ్యత లేని వాటి కొరకు చింతించుదుము. మన ఆహారమును గురించి మరియు వస్త్రములను గురించి మరియు లోక అవసరతలను గురించి మనము చింతించ అవసరము లేదని యేసు మనకు చెప్పాడు. అడవి పువ్వులు ఎదుగునట్లు చేయు దేవుడు మరియు ఆకాశపక్షులను మరియు జంతువులను పోషించు దేవుడు మీకు మరియు నాకు పోషణను అందించలేడా? మనము యెహోషువా గురించి చదువుకొనిన విధముగా, మనము ఇక్కడ ఒక ప్రశ్నను ఎదుర్కొన్నాము అదేమనగా మీరు దేనిని గురించి చింతించుచున్నారు?

జవాబు యేమనగా, మనము దేవుని రాజ్యమును ఆయన నీతిని వెదకుటలో చింతించవలసిన వారమై యున్నాము.

అయితే నేటి క్రైస్తవులు లోకసంబంధమైన ఆశీర్వాద ములను వెదకుదురు మరియు లోక విషయాల కొరకు మొదటి ప్రాధాన్యతను ఇచ్చుచున్నారు. దేవుని రాజ్యము మరియు ఆయన నీతి అనువాటికి రెండవ ప్రాధాన్యతను ఇచ్చుచున్నారు. అయితే వారు జ్ఞాపకము ఉంచుకొనవలసిన దేమనగా వారు ఇప్పటికే ఓటమి అను మార్గములో ప్రవేశించి యున్నారు!

నా ప్రియ సహోదరులారా! మీరు నిరాశ చెంది మరియు ఓటమి పాలైన వారిగా భావించుచున్నారా? మీరు మీ కుటుంబ సభ్యులనందరిని సమకూర్చి యేసుక్రీస్తుకు ప్రార్థన చేసినట్లయితే, ఆయన మీ సమస్త భారమును మరియు చింతలను తీసివేయును, మీ అప్పులు తీర్చబడతాయి, మీ కుటుంబము మరియు మీ పిల్లలు ఆశీర్వదించబడుదురు, మీ పిల్లలు మంచి భవిష్యత్తును కలిగియుందురు.

మీ యౌవన వయస్సులోనే యేసునందు మంచి జీవితము జీవించుటకు మీరు నిర్ణయించుకున్నట్లయితే మరియు మీరు మీ పాత జీవితమును తిరిగి చూచుకొన్నట్లయితే, మీరు విజయవంతమైన జీవితమును జీవించారని మీరు కనుగొందురు! ప్రభువు పట్ల భయము కలిగినవారి పట్ల బైబిల్ ఈ విధముగా వాగ్దానము చేస్తుంది అదేమనగా నీ చేతుల కష్టార్జితమును అనుభవించెదవు (కీర్తనలు 128:2). ఇతరులు నీకు సహాయము చేయుటకు మీరు ఎదురు చూచుట కంటే దేవుడే మీకు సహాయకుడిగా ఉండునట్లు జీవించుము. అటువంటి ఆశీర్వాదములను పొందుకొనుటకు, దేవుని రాజ్యమును వెదకుటకు ప్రయత్నము చేయుము.

దేవునికి మీ సేవ శేష దుష్ప్రభావముల మరియు బాహ్యాపరమైన ప్రభావములనుండి విడుదల పొందినదిగా ఉండవచ్చును. ఎటువంటి లోక బహుమానమును ఆశించకుండ మీరు పని చేసినప్పుడు పరలోకము నుండి మిమ్ములను ఆశీర్వదించుటకు దేవుడు సంతోషపడతాడు. మీ పరిచర్య చిన్నదైనా లేక పెద్దదైనా అయి ఉండవచ్చును, దానిని సంతోషముగా అంగీకరించుము హృదయపూర్వకముగా దానిని చేయుము. అది నీకు పరిపూర్ణ ఆశీర్వాదములను తీసుకొని వస్తుంది. దేవుడు తగిన సమయములో మీకు సహాయమును పంపును. ఆయన మిమ్ములను ఈ లోకములో అనగా రోగములు మరియు బాధలతో నిండియున్న ఈ లోకములో ఆదరించును. మీ జీవిత తుది శ్వాసవరకు మీ అక్కఱలను తీర్చుటకు ఆయన సామర్థ్యము కలిగినవాడు. దేవుని చేతులనుండి మనము పొందుకొను ఆశీర్వాదములు పరిపూర్ణమైనవి, ఏ కొదువ లేనటువంటివి మరియు అద్భుతమైనవి. దేవుని నుండి ఆశీర్వాదములన్నియు పొందుకొనుటకు మనము ఆయన రాజ్యమును మరియు ఆయన నీతిని వెదకుటకు మన ఆశయమును మార్చుకోవలసిన వారమై యున్నాము!

...... తరువాయి భాగము 6వ పేజిలో

नहेम्याह बाइबल कॉलेज
रेसिडेन्शल कॉलेज, चेन्नई।

ECHO OF HIS CALL 1966-2016 (ECHO GROUP)

माध्यम: हिन्दी

सदस्यता के लिए पंजीकृत उम्मीदवार - ATA

Regd. Candidate for Membership ATA NEHEMIAH BIBLE COLLEGE CHENNAI ECHO OF HIS CALL ★ Estd. 1969

सुविख्यात अंतर्राष्ट्रीय मसीही अगुवे तथा पिछले 53 वर्षों से सेवारत वरिष्ठ पासवान

सर्टिफिकेट इन थियोलॉजी – 1 साल
डिप्लोमा ऑफ थियोलॉजी – 2 साल

योग्यता 10 वी या अधिक
जल्दी करें!

Contact : The Chairman, Nehemiah Bible College.
10, MOHAMMED ABDULLAH 2ND STREET, CHEPAUK, CHENNAI - 600 005, INDIA.
Phone : (+91-44) 2852 8282, Cell : (+91) 98410 71852 / 95661 31858
E.mail : sam@echoofhiscall.org / Website : www.echoofhiscall.org
★ ऑनलाइन कक्षाएं उपलब्ध हैं ★

GREAT COMMISSION PARTNERS

ECHO OF HIS CALL MINISTRIES SINCE 1969

# యేసుక్రీస్తు యొక్క గొప్ప ఆజ్ఞను గైకొనుటలో పాలిభాగస్తులు

భరించుటకు (గలతీ 6:2), పాలుపొందుట (రోమా 12:13) మరియు ప్రజ్వలింప చేయుట (2తిమోతి 1:6)

ప్రార్థనా మనవులు

## అక్టోబర్ 19 2022 నుండి నవంబర్ 18 2022 వరకు

(ఈ భాగమును బయటకు తీసుకొని, దానిని మడిచి మీ పరిశుద్ధ గ్రంథములో పెట్టుకొని ఎడతెగక ప్రార్థించండి)

## దేవుడు తన పనిలో ఉన్నాడు!

### స్తుతించుట కొరకు విషయాలు

**అక్టోబర్ 19 :** సువార్త ప్రకటించని ప్రదేశములలో సువార్త ప్రకటించుటకు మాకు కృపతో సహాయమును చేయుచున్నందుకు దేవుని స్తుతించుడి.

**అక్టోబర్ 20 :** మా ప్రధాన మరియు శాఖ సంఘములకు అధిక విశ్వాసులను అనుగ్రహించినందుకు ఆయనను స్తుతించుడి.

**అక్టోబర్ 21 :** మా ప్రధాన సంఘములో పురుషుల సభను ఆయన ఆశీర్వదించి -నందుకు ఆయనను స్తుతించుడి.

**అక్టోబర్ 22 :** మా ముద్రణాయంత్రములో ముద్రించబడి మిషన్ ఫీల్డులకు పంపించబడుచున్న 16 భాషలలోని మాప్రచురణలను ఆయన ఆశీర్వదించినందుకు ఆయనను స్తుతించుడి.

**అక్టోబర్ 23 :** మా సెయింట్ పాల్స్ మెట్రిక్యులేషన్ పాఠశాల, నెహెమ్యా బైబిల్ కళాశాల మరియు వేదాంత కరస్పాండెన్స్ కోర్సులు మొదలగు వాటిని బట్టి దేవుని స్తుతించుడి.

**అక్టోబర్ 24 :** మా ప్రధాన సంఘములోని స్త్రీల సభను బట్టి దేవుని స్తుతించుడి.

**అక్టోబర్ 25 :** వేదాంత సదస్సులను క్రమముగా నిర్వహించుటకు దేవుడు మాకు సహకరించినందుకు ఆయనను స్తుతించుడి.

**అక్టోబర్ 26 :** 1969వ సంవత్సరము నుండి మాసపత్రిక విషయములో మేము సమర్పణ కలిగియుండుటకు ఆయన ఆశీర్వాదములను బట్టి ఆయనను స్తుతించుడి.

**అక్టోబర్ 27 :** మా పనివారి కుటుంబములపై ఆయన ఆశీర్వాదములను కుమ్మరించినందుకు ఆయనను స్తుతించుడి.

**అక్టోబర్ 28 :** మా ప్రార్థనా భాగస్వాములు, చందా భాగస్వాములు, విశ్వాస భాగస్వాములు, జీవిత భాగస్వాములు, సువార్త భాగస్వాములు మరియు వారి కుటుంబములను బట్టి దేవుని స్తుతించుడి.

**అక్టోబర్ 29 :** ప్రతిధ్వనించు పిలుపు పరిచర్యలయందు 54వ సంవత్సరములోనికి ప్రవేశించుటకు ఆయన కృప చూపినందుకు ఆయనను స్తుతించుడి.

**అక్టోబర్ 30 :** 54వ సంవత్సరములో ప్రవేశించిన సందర్భముగా కన్వెన్షన్ కార్యక్రమమును నిర్వహించుటకు సహాయమును చేసినందుకు ఆయనను స్తుతించుడి.

**అక్టోబర్ 31 :** ఇతర పరిచర్యలకు కూడ సహకరించుటకు సహాయము చేయుచున్నందుకు ఆయనను స్తుతించుడి.

**నవంబర్ 01 :** గత నెలలో దేవుడు మా ఆర్థిక మరియు ఆత్మీయ అక్కఱలను తీర్చినందుకు ఆయనను స్తుతించుడి.

**నవంబర్ 02 :** గత నెలలో మా ప్రతిధ్వనించు పిలుపు పరిచర్యల కార్యములను బట్టి దేవుని స్తుతించుడి.

**నవంబర్ 03 :** మా పాస్టర్ యస్. శ్యామ్ సెల్వ రాజ్ మరియు ఆయన కుటుంబమును పట్ల సమృద్ధి ఆశీర్వాదములను బట్టి దేవుని స్తుతించుడి.

### ప్రార్థించుటకొరకు విషయాలు

**నవంబర్ 04 :** మా ఉపసంపాదకులు మరియు వారి కుటుంబ సభ్యుల కొరకు ప్రార్థించుము

**నవంబర్ 05 :** మా భాగస్వాములు మరియు వారి కుటుంబ సభ్యుల కొరకు ప్రార్థించుము.

**నవంబర్ 06 :** మరల అనారోగ్యముతో ఉన్నటువంటి మా సహోదరి జెస్సి వీణ శ్యామ్ సెల్వ రాజ్ కొరకు ప్రార్థన చేయుము.

**నవంబర్ 07 :** తన జీవిత చరిత్రను వ్రాయుటలో మా సీనియర్ పాస్టర్ విజయవంతము అగుటకు ప్రార్థించుము

**నవంబర్ 08 :** అన్ని క్రైస్తవ సంస్థలు మరియు మిషనరీలకొరకు ప్రార్థించుము.

**నవంబర్ 09 :** ప్రపంచములోని అన్ని దేశములనుండి కరోనా వైరస్ తొలగిపోవునట్లు ప్రార్థించుము.

**నవంబర్ 10 :** ప్రపంచమంతట సమాధానము నిలిచియుండునట్లు ప్రార్థించుము.

**నవంబర్ 11 :** స్త్రీలు మరియు పిల్లలకు వ్యతిరేకముగా జరుగుచున్న హింస విషయములో దేవుని కాపుదల కొరకు ప్రార్థించుము.

**నవంబర్ 12 :** ఈ నెలలో ప్రతిధ్వనించు పిలుపు పరిచర్యలకు కావలసిన నిధుల కొరకు ప్రార్థించుము

**నవంబర్ 13 :** అన్ని క్రైస్తవ సంస్థలు మరియు సంఘములపై కాపుదల మరియు ఆశీర్వాదము కొరకు ప్రార్థించుము.

**నవంబర్ 14 :** అన్ని పరిస్థితులలో మన దేశము ఐక్యత కలిగి మరియు అభివృద్ధి చెందునట్లు ప్రార్థించుము.

**నవంబర్ 15 :** విశ్వాసులందరి మనో నేత్రములకు ప్రకాశము కలుగునట్లు ప్రార్థించుము

**నవంబర్ 16 :** మా నెహెమ్యా బైబిల్ కళాశాల విద్యార్థులు మరియు వారి చదువుల కొరకు ప్రార్థించుము.

**నవంబర్ 17 :** ఈ సంవత్సరము మా సెయింట్ పాల్స్ మెట్రిక్యులేషన్ పాఠశాల అడ్మిషన్ కొరకు అనేకులు వచ్చునట్లుగా ప్రార్థించుము.

**నవంబర్ 18 :** మా సీనియర్ పాస్టర్ యస్. శ్యామ్ సెల్వ రాజ్ మరియు అతని కుటుంబ క్షేమము కొరకు ప్రార్థించుము.

4వ పేజి తరువాయి భాగము..

## సంఘముగా కూడుకొనుట!

నేటి దినములలో అధిక సంఖ్యలో క్రైస్తవులు ఆదివారములలో దేవుని ఆరాధించుటకు నిర్లక్ష్యము చేయుచున్నారు. ఇట్లు వారు ఏమని నిరూపించుకొనుచున్నారనగా వారు వారి స్వంత సంఘముల విషయములో సరియైన బంధము మరియు అనుబంధము లేదు అని వారు ప్రఖ్యాతిగాంచిన దేవుని సేవకులచేత తప్పుగా సోషల్ మీడియాల ద్వారా అనగా టెలివిజన్, యూట్యూబ్‌లకు ఆకర్షితులై వారికి దేవుడిచ్చిన కాపరులు మరియు సంఘములను వారు విడిచిపెట్టుచున్నారు. ఇది చాలా ప్రమాద కరమైనది.

1. ప్రభువైన యేసుక్రీస్తు యొక్క ప్రతి విశ్వాసి ఒక మంచి కాపరిని మరియు సంఘమును దేవుని సహాయము చేత కనుగొనాలి.

2. వారు సంఘము మరియు కాపరితో చాలా సన్నిహితమైన సంబంధము కలిగియుండాలి మరియు విఫలము కాకుండ సంఘ అన్ని కార్యక్రమములకు హాజరు కావాలి.

3. వారు కాపరికి అన్ని విషయములలో లోబడాలి మరియు సంఘములో హృదయ పూర్వకముగా కాపరికి సహకరించాలి మరియు ప్రభువు నడిపించినట్లు ప్రభువును సేవించాలి.

... కొందరు మానుకొనుచున్నట్లుగా, సమాజముగా కూడుట మానక, ఒకనినొకడు హెచ్చరించుచు, ఆ దినము సమీపించుట మీరు చూచిన కొలది మరి యెక్కువగా ఆలాగు చేయుడి (హెబ్రీ.... 10:25). యెహోవా మందిరములో నాటబడినవారై వారు మన దేవుని ఆవరణములలో వర్ధిల్లుదురు ( కీర్తనలు 92 : 13).

## 3. ఆశయములు కలిగిన వ్యక్తులు దేవుని ఉద్దేశమును నెరవేర్చుదురు!

ప్రభువైన యేసుక్రీస్తు ఈ లోకములో జీవించినప్పుడు ఒక ఉద్దేశమును కలిగి యుండెను. అనేక కారణములచేత ఆయనను అనేకులు వెంబడించారు. ఆయన చేయుటకు అనేక విధులను కలిగియుండెను మరియు గొప్ప నిరీక్షణ కలిగియుండెను. అయినప్పటికి, ఏ ఉద్దేశము కొరకైతే దేవునిచేత పంపబడ్డాడో ఆ ఉద్దేశమును నెరవేర్చుటకు ఆయన జాగ్రత్త కలిగియుండెను. నన్ను పంపిన వాని చిత్తము నెరవేర్చుటయు, ఆయన పని తుద ముట్టించుటయు నాకు ఆహారమైయున్నది (యోహాను 4 : 34).

యేసుక్రీస్తు తన ఉద్దేశమును నెరవేర్చుటకు అనేక ఆటంకములను మరియు వ్యతిరేకతలను ఎదుర్కొన్నాడు. ఆయన కాలములోని ప్రజలు ఆయన యందు విశ్వాసముంచలేదు (మత్తయి 13:58). ఆయన మెస్సీయగా అంగీక రించబడలేదు (యోహాను 1:11). వారు ఆయనను వ్యతిరేకించారు (మత్తయి8:34). ఆయన వడ్రంగివాని కుమారుడని ఎగతాళి చేశారు (మత్తయి 13:55). అనవసరమైన ప్రశ్నలు అడిగి ఆయనను గాయపరచారు (యోహాను8:6). ఆయన కొరడాలతో కొట్టబడ్డాడు (మత్తయి 27:26). వారు ఆయన ముఖము మీద ఉమ్మి వేశారు (మార్కు 15:9). ఆయన సిలువ వేయబడి చంపబడ్డాడు ( మార్కు 15:24).

ఈ చేదు అనుభవాలన్నిటి మధ్య, ఏ ఉద్దేశముతో నైతే ఈ లోకానికి పంపబడ్డాడో ఆ ఉద్దేశమును మరచిపోక తనను పంపిన తండ్రి చిత్తమును నెరవేర్చాడు కాబట్టి మనము కూడ ఆయన వలె మార్పు చెందాలి.

ప్రియమైన దేవుని పిల్లలారా, మీ జీవితములో మీ ఆశయము ఏమిటి? ఈ సమయము నుండి కేవలము ప్రభువును సంతోష పెట్టునట్లు మీరు నిర్ణయము తీసుకోవాలి. దేవుని ప్రణాళికను నెరవేర్చుటలో మీ ఆశయము నందు మీరు బలముగా ఉన్నట్లయితే, ఆయన మిమ్ములను ఆశీర్వదించును.

## 4. ఆశయము గల ప్రజలు వారి పనిని పూర్తిచేయుదురు!

చేయుటకు నీవు నా కిచ్చిన పని నేను సంపూర్ణముగా నెరవేర్చి భూమిమీద నిన్ను మహిమపరచితిని అని యేసు చెప్పాడు (యోహాను 17:4). యేసుక్రీస్తు ఈ విధముగా ప్రార్థన చేసినప్పుడు, మనకు అప్పగించిన పని విషయములో మనము కూడ క్రీస్తు వలె బాధ్యత కలిగినవారముగా ఉండాలని మనకు అర్థమ వుతుంది. అపొస్తలుడైన పౌలు సెలవిచ్చిన దేమనగా, ఇదిగో నేనిప్పుడు ఆత్మయందు బంధింపబడినవాడనై యెరూషలేమునకు వెళ్లు చున్నాను, అక్కడ నాకు ఏమేమి సంభవించునో నాకు తెలియదుగాని,


# నెహెమ్యా బైబిల్ సాయంకాల కళాశాల,

చేపక్ మరియు సంతోషపురమ్, చెన్నై.

ECHO OF HIS CALL 1969-2019 (ECHO GROUP)

మీడియమ్: తమిళ్

Regd. Candidate for Membership ATA NEHEMIAH BIBLE COLLEGE CHENNAI ★ ECHO OF HIS CALL ★ Estd.: 1969

సభ్యత్వముకొరకు రిజిస్టర్ చేసుకొన్న క్యాండిడేట్ ఏసియా థియాలజికల్ అసోసియేషన్ (ATA)
గడచిన 53 సంవత్సరములనుండి సీనియర్ పాస్టర్లు మరియు
అంతర్జాతీయ క్రైస్తవ నాయకులచేత గుర్తించబడినది

## సర్టిఫికేట్ ఇన్ థియాలజీ : ఒక సంవత్సరము

అర్హత: 10వ తరగతి మరియు దానిపైన
అడ్మిషన్‌కొరకు త్వరపడండి!

**Contact : The Chairman, Nehemiah Bible College.**

10, MOHAMMED ABDULLAH 2ND STREET, BELLS ROAD, CHEPAUK, CHENNAI - 600 005, INDIA.
Phone : (+91-44) 2852 8282, Cell : (+91) 98410 71852 / 95661 31858
E.mail : sam@echoofhiscall.org / Website : www.echoofhiscall.org

బంధకములును శ్రమలును నా కొరకు కాచుకొని యున్నవని పరిశుద్ధాత్మ ప్రతి పట్టణములోను నాకు సాక్ష్యమిచ్చుచున్నాడని తెలియును. అయితే దేవుని కృపాసువార్తను గూర్చి సాక్ష్యమిచ్చుటయందు నా పరుగును, నేను ప్రభువైన యేసువలన పొందిన పరిచర్యను, తుదముట్టింపవలెనని నా ప్రాణమును నా కెంతమాత్రమును ప్రియమైనదిగా ఎంచుకొనుటలేదు (అపొస్తలుల ..... 20 : 22-24).

అపొస్తలుడైన పౌలు సెలవిచ్చినదేమనగా, ప్రభువైన యేసుక్రీస్తునుండి తాను పొందుకున్న పరిచర్యను పూర్తి చేయుటకు కోరుకున్నాడు. యేసు తనకు అప్పగించిన పనిని పూర్తిచేసినట్లే పౌలు కూడ తనకు అప్పగించిన పనిని పూర్తిచేయాలని కోరుకొనడము మనము గమనించవలసిన విషయము.

అదే పరిచర్య మన చేతులకు కూడ అప్పగించబడినది. దేవుడు ఏ ఉద్దేశము లేకుండ ఎవరిని పిలువడు. దేవుడు మనిషిని చీకటిలోనుండి పిలిచి అతనిని తన స్వంత బిడ్డగా మార్చినప్పుడు, ఆయన ఒక ప్రత్యేకమైన పనిని ఇస్తాడు మరియు దానిని పూర్తిచేయుటకు బాధ్యతను కూడ ఇస్తాడు. ఒకడు దేవుని ఉద్దేశములో చివరి వరకు నిలిచి తనకు ఇవ్వబడిన దేవుని పనిని పూర్తి చేయాలి. ఈ దినములలో, అనేకులు గొప్ప ప్రణాళికలతో ప్రారంభము చేయుదురు, కొంతకాలము కొనసాగిన తరువాత ఆటంకములు ఎదురైనప్పుడు వారు వారి ఉద్దేశమును మరియు ఆశయములను విడిచిపెట్టుదురు, వాయిదా వేయడము ప్రారంభము చేయుదురు లేక మరొక మార్గములో తిరుగుదురు. తుదకు వారు గొప్ప ఓటములను ఎదుర్కొందురు. మీరు దర్శనమును కలిగియున్నట్లయితే, మీరు ఆ దర్శనమునకు గట్టిగా హత్తుకొని యుండాలి ఎందుకనగా అది మీ స్వంత జీవితము కన్న గొప్పది.

నేడు నేను ఈ మాటలను ప్రకటించుచుండగా, నన్ను చూచు ప్రజలు ఈ విధముగా ఆలోచించవచ్చును, ఇప్పుడు సహోదరుడు శ్యామ్ ఏ సమస్యను కలిగియున్నాడు? అయితే నా దర్శనమును మరియు ఆశయమును నెరవేర్చుటకొరకు నేను గత 54 సంవత్సరముల కాలములో ఖర్చుపెట్టిన దానిని వారు ఎరుగపోయివుండవచ్చును. అనేక సందర్భములలో నేను శరీరబలహీనతలు మరియు ఆర్థిక ఇబ్బందుల కారణమున గొప్ప కష్టములలోని వెళ్లాను.

## మీ సెల్‌ఫోన్ వర్తమానములు.

మా స్నేహితుల నుండి మా సెల్‌ఫోన్లనుండి ప్రతిరోజు బైబిల్ వచనములు మరియు విస్తారమైన చిత్రాలు మేము పొందుకొనుచున్నాము. వాస్తవమునకు, మేము వాటన్నిటి ద్వారా వెళ్లలేని పరిస్థితులలో ఉన్నాము. మా సెల్‌ఫోన్‌లలో నుండి వాటిని తీసివేయడము తప్ప మరొక మార్గము లేదు. కాబట్టి మేము ప్రేమతో మరియు దీనమనస్సుతో మీకు విన్నవించుకొనునది ఏమనగా బైబిల్ వచనములను, సాధారణ వర్తమానములను మరియు మా సెల్‌ఫోన్‌లకు చిత్రాలను పంపించడము ఆపివేయండి. అయితే మీరు మీ ప్రార్థన విన్నపములను మరియు ప్రత్యేక వర్తమానములను ఎల్లప్పుడు పంపించవలసినదిగా మనవి చేయుచున్నాము. మీరు అర్థము చేసుకున్నందుకు మీకు వందనములు!

**PR. S. SAM SELVA RAJ.**

## ప్రతిధ్వనించు పిలుపు యొక్క పోస్టల్ కోర్సులు

**భారతదేశములో ఉన్న అభ్యర్థులకు మాత్రమే**

### 1. బైబిల్ కోర్

నూతనక్రైస్తవులకు మరియు క్రైస్తవేతరులకు పరిశుద్ధగ్రంథ సత్యములు అనే ప్రాథమిక సత్యములు అను దానిమీద మేము పోస్టల్ కోర్సును సమర్పించుచున్నాము. ఇంగ్లీషులో-57 పేజీలు, హిందీ-76 పేజీలు మరియు తమిళములో 96 పేజీలు కలవు. మీ కొరకు నూతన జీవము అనే టైటిల్ కలిగిన కోర్సు పుస్తకమును మీరు పొందుకుందురు. ఈ కోర్సు పూర్తయిన తరువాత, మీకు సర్టిఫికెట్ ఇవ్వబడుతుంది. ఖచ్చితమైన ఫీజు అంటు ఏమి లేదు. మీరు ఆశీర్వదించబడుదురు!

### 2. వేదాంత దూరవిద్య

అడ్వాన్స్‌డ్ దూర విద్య వేదాంత కరస్పాండెన్స్ కోర్సుగా పిలువబడి అందుబాటులో ఉన్నది. ఇది ఇంగ్లీషులో -537 పేజీలు మరియు తమిళములో -652 పేజీలు కలిగియున్నది. ఈ కోర్సు పాస్టర్లకు, సువార్తికులకు, క్రైస్తవ నాయకులకు మరియు సామాన్య ప్రజలకు అనగా దేవుని పరిచర్య చేయుటకు ఎవరైతే ఆశకలిగియున్నారో వారికి అందుబాటులో ఉన్నది! ఈ కోర్సునకుగాను 1,000 రూపాయలు తీసుకొనబడును. 149 అధ్యాయములతో 7 పుస్తకములు సరఫరా చేయబడతాయి. సర్టిఫికెట్ ఇన్ మినిస్ట్రీ అవార్డుగా ఇవ్వబడుతుంది. దేవుడు మిమ్ములను ఆశీర్వదించునుగాక!

మరిన్ని వివరములకు, మాకు వ్రాయండి.

**The Chairman, Nehemiah Bible College,**
Echo of His Call, Post Box 2957
CHEPAUK, CHENNAI - 600 005.
Ph.: (044) 2852 8282, 2852 9293, 2854 7766,
Cell : 98410 71852, 95661 31858
E.mail : biblecor@yahoo.co.in

## ప్రతిధ్వనించు పిలుపు మాసపత్రికను ఉచితముగా పొందు ఒక మంచి అవకాశము

మీ స్నేహితులు మరియు బంధువుల చిరునామాలను మీరు మాకు పోస్టు, ఉత్తరము, ఈ- మెయిల్, వాట్సాప్ లేక ఫోన్ ద్వార పంపగలిగినట్లయితే, మేము వారికి ఉచితముగా ప్రతినెల ప్రతిధ్వనించు పిలుపు మాస పత్రికను పంపిస్తాము.

## పన్ను మినహాయింపు

పేద మరియు అనాద పిల్లలకు ఉచిత విద్యనందించుటకు, విధవరాండ్రకు, ఎటువంటి ఆధారంలేని అనేకమందికి ఆహారము, దుస్తులు మరియు నివాసంవంటి కనీస వసతులను అందించుచున్న మా ప్రేమపూర్వక పరిచర్యలో మీరును పాలుపంచుకోవచ్చు. ఈ పనిలో మాకు సహాయపడుటకుగాను మాకు విరాళాలు పంపదలచిన వ్యక్తి లేక సంస్థకు 80జి ఆదాయపు పన్ను చట్టంక్రింద పన్నుమినహాయింపు లభిస్తుంది. మీరు పంపిన విరాళాలకు అధికారిక రశీదు అందజేయబడుతుంది. **"ECHO OF HIS CALL EDUCATIONAL TRUST"** అను పేరుతో డి.డి. లేదా చెక్కును పంపగలరు. ఆదాయపన్ను మినహాయింపుకొరకు మీ ఆధార్ సంఖ్యను మరియు ప్యాన్‌సంఖ్యను మాకు పంపుము.

| | | |
|---|---|---|
| Account Name | : | ECHO OF HIS CALL EDUCATIONAL TRUST |
| Account Number | : | 1023 2923 805 |
| Bank Name | : | STATE BANK OF INDIA |
| Branch | : | TRIPLICANE, CHENNAI - 600 005 |
| IFSC Code | : | SBIN 0000249 |
| SWIFT Code | : | SBI NIN BB 455 |



# దీన స్థితి నుండి ఉన్నత స్థితిలోనికి
# PIT TO PALACE

(పాస్టర్ యస్. శ్యామ్ సెల్వ రాజ్ గారి జీవిత అనుభవములు)

చదువువాడు గ్రహించును గాక (మత్తయి 24:15)

## ప్రచురణలలో నా దర్శనము అభివృద్ధి చెందుట!
## PROGRESS OF MY VISION IN PUBLICATIONS!




Dr. N. Jeevanandam



Rev. S. Devadasan

నా పాఠశాల దినములనుండి కూడ, నేను పుస్తకములను చదువుటలో ఎంతో ఆసక్తిగా ఉంటిని. ప్రాముఖ్యమైన క్రైస్తవ మాసపత్రికలు అనగా డాక్టర్. యన్. జీవానందము గారిచే వ్రాయబడిన మాగిచ్చి మరియు రెవరెండ్ యస్. దేవదాసన్ గారిచే వ్రాయబడిన హెరాల్డ్ ఆఫ్ హిజ్ కమింగ్ అను పత్రికలను చదువుచు ఉండేవాడిని అవి నాకు గొప్ప ఆదరణను మరియు దేవుని పని చేయు శక్తిని నాకు కలుగజేశాయి.



Registered with the Registrar of News Paper
For India under R.N.I. 11967/'67

வருட சந்தா ரூ.1/-

வருகையின் தூதன்

Those who turn the world upside down. Acts.17:6.

Vol. 68 கர்த்தாவே, நியாயத்தை கேட்டருளும், என் கூப்பிடுதலைக் கவனியும், சங்.17:1 செப்டம்பர் 2022 No.9



పరలోకములో ఉన్న ప్రభువు నుండి భూమిమీద ఉన్న నేను పొందుకున్న ఈ ఆశీర్వాదములను ముద్రించి వెలుగులోనికి తీసుకొనిరావాలని నేను ఎంతో ధృఢమైన కోరికను కలిగియుంటిని. అయితే నాకు అవసరమైన సామాగ్రిని కొనుగోలు చేయుటకు డబ్బు లేకుండ ఉండేది.

కాబట్టి, నేను నా ఆశయములను మరియు ప్రత్యక్షతలను క్రమముగా కాగితము మీద వ్రాసి పెట్టుకొనెడివాడిని. మరియు ఆ కాగితములమీద నా చేతులు ఉంచి ప్రార్థన చేయడము ప్రారంభము చేసి ముందుకు వెళ్లుటకు నడిపించుమని ప్రభువును అడిగేవాడిని. నేను ఎంతగానో చింతించాను, ఎందుకనగా నేను వ్రాసుకొనుచు ఉన్న కాగితములు అధికమగుచుండెను. కాబట్టి వస్త్రములను మరియు ఇతర వస్తువులను కొనుగోలు చేయడానికి బదులుగా నేను కలిగియున్న కొంత మొత్తముతో నేను కాగితమును, కలమును, సిరా అను మొదలగువాటిని కొనుగోలు చేయుటకు ప్రారంభము చేశాను. తరువాత ప్రభువు నుండి నేను పొందుకొనిన వర్తమానములను వ్రాయుటకు ప్రారంభము చేసి ఇతరులకు వాటిని పంచిపెట్టాను.

దేవునిచేత నాకు బయలుపరచబడి చేతివ్రాతచేత వ్రాయబడిన వర్తమానములను నేను నా స్నేహితులకు మరియు తెలిసినవారికి పంచిన ప్రతిసారి, స్పందన చాలా చక్కగా ఉండెను. కొన్ని నెలల లోపలనే, నేను ఈ వర్తమానములను టైప్ చేయబడిన పుటల ద్వార మరియు సైక్లోస్టైలింగ్ యంత్రము ద్వార ఇతరులకు పంచుటను ప్రారంభము చేశాను నేను ఈ యంత్రములను నా తలమీద మరియు భుజముమీద మోసుకొని పోవుచుండెడివాడిని. మరల, కొంత సమయము తరువాత, నేను ఈ వర్తమానములను ముద్రించిన కాగితముల కాపీలచేత అధికముగా పంచుటను ప్రారంభము చేశాను, నేను దానికోసము డబ్బు చెల్లించవలసి ఉండేది ఇట్లు నా ప్రచురణ పరిచర్య ప్రారంభమయినది. నా స్నేహితుడు శ్రీ. యమ్. మునుస్వామి నా ప్రచురణ పరిచర్యలో ఎంతగానో సహాయము చేశాడు ఇతడు ఒక అవిశ్వాసి. ఈ దినముల కాలమందు నేను మడచుట మరియు బైండింగ్ అను పనులను నాకుగా నేను చేసెడివాడను.




Mr. M. Munusami

మొదట, మేము ప్రతిధ్వనించు పిలుపు మాసపత్రికను తమిళము మరియు ఇంగ్లీషు అను రెండు భాషలలో మాస వార్త పత్రికను ప్రారంభించాము, తరువాత తమిళము మరియు ఇంగ్లీషు పక్షము రోజుల వార్త పత్రికను, తరువాత అది రెండు వేరు వేరు రిజిస్టర్డ్ వార్త పత్రికలుగా అనగా తమిళము మరియు ఇంగ్లీషు మాస వార్త పత్రికలుగా మార్పు చెందాయి. ఇప్పుడు మాస వార్త పత్రికలు తమిళము, ఇంగ్లీషు, సిన్హలా, మళయాళమ్, ఆఫ్రికన్లు తెలుగు, హిందీ, కన్నడ, మరాఠి, అస్సామెసె, బెంగాళి, ఉర్దు, నేపాలి, గుజరాతి, ఒడియా మరియు పంజాబి అను భాషలలో ప్రచురణ చేయబడుచున్నాయి. ప్రతిధ్వనించు పిలుపు మాత్రమే ప్రపంచవ్యాప్తముగా 16 భాషలలో రిజిస్టర్డ్ఐన వార్త పత్రికగా ప్రచురించబడుచున్నది. అవన్నియు భారతదేశ ప్రభుత్వముతో వ్యక్తిగత వార్తా పత్రికలుగా రిజిస్టర్డ్ అయ్యాయి.




Echo of His Call Magazines in 16 languages



*Pr. Sam with his daughter Angeline carried magazines for distribution*

నేను వాటినన్నిటిని వేరు వేరు స్థలములకు నా సైకిలుమీద తీసుకొని పోవలసియుండెను తరువాత దేవుడు నన్ను మోటారు సైకిలుతో ఆశీర్వదించాడు. ఈ వాహనముతో నా కుమార్తెయైన ఏంజెలిన్ సెల్వకుమారితో కలసి దూర ప్రదేశములకు ప్రయాణము చేశాను. అదనముగా ప్రతిధ్వనించు పిలుపు మాసపత్రికను సింది, కొంకణి మరియు మణిపురి అను భాషలలోనికి ప్రచురించాను, అయితే నాకు సరియైన ఉద్యోగులు అందుబాటులో ఉండకపోవుట వలన, నేను నా ప్రణాళికను కొనసాగించలేకపోయాను.

నేను మాస పత్రికల కొరకు తమిళము మరియు ఇంగ్లీషు భాషలలో ఆర్టికల్స్ వ్రాస్తున్నప్పుడు, దేవుడు మా ఉపసంపాదకుల, అనువాదకుల మరియు ఉద్యోగ సిబ్బంది అను మొదలగువారి అలసిపోని ప్రయత్నముల ద్వార నాకు సహాయము చేయుచుండెను, ఈ విధముగా మేము మా మాస వార్త పత్రికలను ఎటువంటి ఆటంకములు లేకుండ ప్రచురించుచుంటిమి. క్రింద ఉన్న వారి కొరకు మీరు ప్రార్థన చేయాలని వారి పేర్లను వ్రాయుచున్నాను.

సిస్టర్. సెరెనా బెవిన్, రెవరెండ్. డాక్టర్. కె. ఆర్. రాజశేఖరన్, డాక్టర్. ఎ. రిచర్డ్ సామ్యేల్, రెవరెండ్. స్టీఫెన్ జోసఫ్, సహోదరులు జయరత్న డి సోయ్సా, సిస్టర్. మంజుల వీరబాహు, సిస్టర్. రేణుక రాజపక్ష, సువార్తికుడైన బెంజమిన్ మోజెస్, బ్రదర్. మోహన్‌కుమార్, డాక్టర్. మరియెట్టి నెల్సన్, పాస్టర్. యన్. మోహన్‌బాబు, సిస్టర్. దోరతీ యస్. థామస్, రెవరెండ్. ఆర్. రామక్రిష్ణ, రెవరెండ్. శషి తివారి, పాస్టర్. జాషువా రాజ్, సిస్టర్. బోర్నాలి థాపరాజ్, రెవరెండ్. డాక్టర్ అంజన్ కుమార్ సింగ్, బ్రదర్. ఇంద్రజిత్ రాయ్, పాస్టర్ షివిందర్ కుమార్, బ్రదర్. భువన్ దేవ్‌కోట, బ్రదర్. రాజ్‌కుమార్ భాండారి, బ్రదర్. పంకజ్ సి. వాడియా, సిస్టర్. సురమ సామ్యేల్, పాస్టర్. ఆశిష్ రమేష్ బాల్ధారి, బ్రదర్. యన్. ప్రకాశమ్, సిస్టర్. గీత గురుస్వామి, సిస్టర్. ఇ. డైసి రాణి, సిస్టర్. యస్. తిరుమగల్, బ్రదర్. జాన్ రోడ్రిగ్స్, బ్రదర్. సి. ఆంథోని రాజ్, బ్రదర్. సి. జె. జోసఫ్, సిస్టర్. ఇ. విశాలట్చి, బ్రదర్. యమ్. మణి, బ్రదర్. కె. ఇంద్రేశ్ కుమార్, బ్రదర్. యల్. మోహన్, బ్రదర్. ఆర్. ఇమ్మానుయేల్ పాల్ మరియు బ్రదర్. ఆర్. విజయ్. ఇది నా కన్నులకు ఆశ్చర్యము కలిగించు కార్యము. అది యెహోవా వలన కలిగినది అది మన కన్నులకు ఆశ్చర్యము (కీర్తనలు 118 : 23).

************

7వ పేజి తరువాయి భాగము.....

అనేకసార్లు నా స్వంత బంధువులు మరియు నమ్మదగిన నా స్నేహితులే నా జీవితములో సమస్యలు సృష్టించారు. దేవుడు నాకు ఇచ్చిన దర్శనమును నెరవేర్చకుండ ప్రతిరోజు నన్ను నిరుత్సాహపరచు మరియు పనిని ఆపు అనేక శక్తులు ఇంకను అనేకములున్నవి మరియు ఇవి నా ఆశయము కలిగిన ప్రయాణమును ఆటంకపరచుచున్నాయి. అయితే నన్ను బలపరచువానియందే నేను సమస్తమును చేయగలను అనే నా నమ్మికయందు నేను బలముగా ఉన్నాను (ఫిలిప్పీ.... 4:13). నేను నమ్మినవానిని ఎరుగుదును ( 2 తిమోతి 1:12). యోబుతో పాటు నేను ఒప్పుకొనునది ఏమనగా ఇదిగో ఆయన నన్ను చంపినను, నేను ఆయన కొరకు కనిపెట్టుచున్నాను (యోబు 13:15). ఈ విషయాలలో నేను చాలా బలముగా ఉన్నాను. ప్రియమైన చదువరి, మీరు కూడ ప్రభువును సేవించుటకు ఆశయము కలిగిన మనిషిగా మార్పు చెందుదువా?

యెరూషలేములో తన కొరకు బంధకములు శ్రమలు వేచియున్నాయని తెలిసిన ప్పటికీ, సెయింట్ పాల్ పిలుపు నుండి వెనుకకు తిరుగలేదు. అనగా ప్రభువునుండి తాను పొందుకున్న పిలుపునుండి వెనుకకు తిరుగలేదు. అతడు తిమోతికి వ్రాస్తు, నేను మంచి పోరాటము పోరాడితిని, నాపరుగు కడముట్టించితిని నా విశ్వాసమును కాపాడుకొంటిని అని చెప్పాడు (2 తిమోతి 4:7). పరుగు పందెములో పరుగెత్తడము కొరకు, ఆయన మనకు ఇచ్చిన తలాంతులను మరియు బహుమతులను ఉపయోగించుటకు ముందుకు రావాలని దేవుడు నిర్ణయించాడు. నా కొరకు నిర్ణయించబడిన పరుగుపందెములో నేను నా పరుగును కడ ముట్టించాను అని సంతోషముగా చెప్పుటకు ఆశయము కలిగిన వ్యక్తివలె మార్పు చెందుటకు నిన్ను నీవే సమర్పించుకొనుము.

## 5. ఆశయము కలిగిన ప్రజలు వారి పనిని నెరవేర్చుదురు!

ఫిలిప్పీ...3 : 13,14 వచనములయందు సెయింట్ పాల్ ఈ విధముగా సెలవిచ్చాడు, సహోదరులారా, నేనిదివరకే పట్టుకొనియున్నానని తలంచుకొనను. అయితే ఒకటి చేయుచున్నాను, వెనుక ఉన్నవి మరచి ముందున్న వాటికొరకై వేగిరపడుచు క్రీస్తుయేసునందు దేవుని ఉన్నతమైన పిలుపునకు కలుగు బహుమానమును పొందవలెనని, గురియొద్దకే పరుగెత్తుచున్నాను. మనలో ప్రతి ఒక్కరు ఆత్మసంబంధమైన గురిని కలిగియుండాలని దేవుడు ఎదురు చూచుచున్నాడు. ఈ గురిని నెరవేర్చిన ప్రతి ఒక్కరికి దేవుడు బహుమానమును కలిగియున్నాడు.

మన గురి ఏమిటి? అది పరలోకమే తప్ప మరొకటియై ఉండకూడదు. ఈ గురిని నెరవేర్చుటకొరకు ప్రతి దానిని మనము దానికి అనుకూలముగా మనము మలచుకొన్నప్పుడు, దేవుడు మనలను ఆశీర్వదించును. మన గురి లోక విషయాలమీద ఉన్నట్లయితే, మనము ఖచ్చితముగా విఫలమగుదుము. లోకసంబంధమైన ఆశలను విడిచిపెట్టి సిలువను మన యెదుట ఉంచుకొన్నట్లయితే మన గురియైన పరలోకమువైపునకు మనము ముందుకు సాగాలి. ప్రభువైన యేసును ఎరుగని వారికి సహాయము చేయులాగున మన హృదయములో మనము కోరికను కలిగియుండాలి,అప్పుడు వారు కూడ రక్షణను పొందుకుందురు.

మన గురి పరలోకమై యుండాలి మరియు ఈ అమూల్యమైన గురిని చేరు ఆశయము కలిగిన వ్యక్తులుగా మనము మార్పుచెందుదుముగాక.

RNI.No.63655/95, Postal Regn.No.TN/CH/(C)/193/21-23 WPP.No.TN/PMG(CCR)/WPP-217/21-23

# Echo of His Call

**YouTube**
Please subscribe

Kindly view and subscribe our **Echo of His Call YouTube Channel** when you get time. Thanks.
- Editor

## OUR BANK DETAILS:

### *1. Bank : State Bank of India*

Branch : **Triplicane, Chennai-5**
Name : **S. Sam Selva Raj**
A/C No. : **1023 2934 679**
IFSC : **SBIN 00 00 249**
SWIFT CODE : **SBI NIN BB 455**

### *2. Bank : ICICI Bank*

Branch : **Anna Salai, Chennai-6**
Name : **Echo of His Call**
A/C No. : **6038 0502 2319**
IFSC : **ICIC 000 6038**

### *3. Bank : State Bank of India*

**(This Account is for Tax Exemption for Indians only )**

Branch : **Triplicane, Chennai-5**
Name : **Echo of His Call Educational Trust**
A/C No. : **1023 2923 805**
IFSC : **SBIN 00 00 249**

**Google Pay: 98410 71858**
**PayPal : SAM SELVA RAJ**
*****
**E.mail : sam@echoofhiscall.org**

# ప్రతిధ్వనించు పిలుపు

**16 భాషలలో మాసపత్రికలు, బైబిల్ కళాశాలలు, పోస్టల్‌కోర్సులు, సంఘస్థాపన, గ్రామ ఆంగ్ల ఉన్నత పాఠశాల, సువార్త ముద్రణాయంత్రము, క్రూసేడులు, సదస్సులు, సామాజికసేవలు మొదలగునవి.**

**సంవత్సరపుకాలపు చందా : రూ॥ 100/-** **జీవితకాలపు చందా : రూ॥ 2000/-**

ప్రతిధ్వనించు పిలుపు పలురకముల కార్యక్రమాలు మీవంటి దేవుని బిడ్డలు ధారాళముగా పంపిన విరాళములు మరియు స్వేచ్ఛ అర్పణలతో కొనసాగించబడుచున్నది. ప్రతిధ్వనించు పిలుపునకు మరియు దాని కార్యక్రమములకు ప్రభువు మిమ్మును నడిపించిన విధముగా మీరు సహాయము చేయవచ్చు. సువార్త అందని ప్రదేశములకు సువార్త అందించుటకు మరియు సంఘములను స్థాపించుటకు మేము మీ సహాయమును కోరుచున్నాము.

ప్రతిధ్వనించు పిలుపు మాసపత్రిక క్రమంతప్పకుండా పొందుకోవాలంటే మాకు వ్రాయండి మీరు మీ చిరునామా, ఈ-మెయిల్ మార్చినప్పుడెల్లా పాత మరియు క్రొత్త చిరునామాలు మాకు తెలియజేయండి.

16 భాషలలోని ప్రతిధ్వనించు పిలుపు మాసపత్రిక మా వెబ్‌సైట్‌లలో కూడ అందుబాటులో ఉన్నది. మీరు అందులోనికి వెళ్ళి చదువగలరు మరియు డౌన్‌లోడ్ చేసుకొని చదివి ఆశీర్వాదము పొందగలరు.

మీ ఉత్తరములు, ప్రార్థనామనవులు మరియు మీ ఆర్థిక సహాయములు (మనియార్డర్స్, చెక్స్ లేక డిమాండ్ డ్రాఫ్ట్స్, నెఫ్ట్, పే పాల్ ( శ్యామ్ సెల్వ రాజ్, sam@echoofhiscall.org ) ఫోన్‌పే (98410 71858), గూగుల్‌పే (98410 71858), వెస్టరన్ యూనియన్, మనిగ్రామ్, మొదలగునవి) దయచేసి ప్రతిధ్వనించుపిలుపు అను క్రింది చిరునామాకు పంపించగలరు.

దయచేసి మీ ల్యాండ్‌ఫోన్ / సెల్‌ఫోన్ సంఖ్యలను మరియు ఈ-మెయిల్ చిరునామాలను నవీకరణ కొరకు పంపించుము.

Our address :

**ECHO OF HIS CALL**

10, MOHAMMED ABDULLAH 2ND STREET, CHEPAUK, CHENNAI - 600 005, INDIA
PH: (+91-44) 2852 8282, 2852 9293, 2854 7766/ Cell: (+91) 98410 71852, 95661 31858 / E.mails: sam@echoofhiscall.org / biblecor@yahoo.co.in
Websites: www.echoofhiscall.org / www.stpaulsmatriculation.com

**YOU CAN SEND YOUR DONATION ONLINE ALSO**

Regd. with the RNI under No . 63655/95
Licenced to post without pre-payment
Postal Regn. No. TN/CH (C) /193/21-23
Licence No. WPP. No. TN/PMG (CCR)/WPP-217/21-23
Date of Publication: First week of every month
Date of Posting : 5th & 6th of every month Posted at
"Egmore RMS / 1 Patrika Channel"
on 6th OCTOBER, 2022
If un-delivered please return to:
**ECHO OF HIS CALL (TELUGU)**
P.O. Box No. 2957, Chepauk, Chennai - 600 005, INDIA.
Phone: (+ 91- 44) 2852 8282, 2852 9293, 2854 7766

***JESUS LOVES YOU!***

**To**

*GOD BLESS YOU!*

Owned and published by **S. Sam Selva Raj** from New No. 8 & 10, Old No. 18 & 19, Mohammed Abdullah 2nd Street, Chepauk, Chennai-600 005 and printed by him at **Echo of His Call Printers**, New No. 8 & 10, Old No. 18 & 19, Mohammed Abdullah 2nd Street, Chepauk, Chennai-600 005. Editor: **S. Sam Selva Raj.**